Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL:2024/86143

Associate Editor : K L Krishnam Raju | Volume : 6 | issue: 160 | Tusday : 03.06.2025 | Price : 3/- | Pages : 4

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :160 | మంగళవారం 3 జూన్ 2025 | వెల : 3 | పేజీలు : 4

WANTED
స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి. అనుభవం,అర్హతను బట్టి ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి సెల్ : 9440815774

## తిరిగి చలామణిలోకి రూ. 2000 నోట్లు?

- ఇంకా ఆర్థిక వ్యవస్థలో రూ.6,181 కోట్ల విలువైన రూ.2000 నోట్లు
- 2025 మే 31 నాటికి 98.26% నోట్లు మాత్రమే వెనక్కి
- ఆర్‌బీఐ ఇష్యూ ఆఫీసుల్లో మార్చుకునేందుకు అవకాశం
- పోస్టాఫీసుల ద్వారా కూడా ఖాతాల్లో జమ చేసుకునే సౌకర్యం
- 2023 మే 19న రూ.2000 నోట్ల ఉపసంహరణ ప్రకటన





### భారత్, అమెరికాల మధ్య

## వాణిజ్య చర్చలు కొనసాగుతున్నాయి

- వాణిజ్యం విషయంలో రెండు దేశాలు కలిసి పనిచేయాలనే భావనతో ఉన్నాయి
- ఈ సమస్యను ఇరుదేశాలు ద్వైపాక్షికంగా పరిష్కరించుకుంటాయి
- జూన్ చివరికి ఇరుదేశాల మధ్య తాత్కాలిక వాణిజ్య ఒప్పందంపై అంగీకారం కుదిరే అవకాశం
- కేంద్ర మంత్రి పీయూష్ గోయల్



## గత పదేళ్లలో తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు

- “తెలంగాణ ఉద్యమం అహింసా పద్ధతిలో సాగింది
- ఉద్యమంలో భాజపా కీలక పాత్ర పోషించింది.
- తెలంగాణకు అనుకూలమని అందరికంటే ముందు నిర్ణయం తీసుకున్న పార్టీ మాది.
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి




## బీజేపీ నేతల ఒళ్ళంతా కుట్రలు.. కుతంత్రాలు

### కొల్లేరు వాసుల సమస్యను

# పరిష్కరించాలి

- పర్యావరణ పరంగా కీలకమైన కొల్లేరు సరస్సును తప్పక రక్షించుకోవాలి
- “కొల్లేరు నీటిని సముద్రంలోకి తీసుకెళ్లే ఉప్పుటేరులో ఆక్రమణలు తొలగించాలి
- కొల్లేరు పరిధిలో 20 వేల ఎకరాల జిరాయితీ, డీ పట్టా భూములు ఉన్నాయి.
- సీఎం చంద్రబాబు



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

పర్యావరణం పరంగా కీలకమైన కొల్లేరు సరస్సును తప్పక రక్షించుకోవాలని సీఎం చంద్రబాబు అన్నారు. కొల్లేరు వాసుల సమస్యలను మానవీయ కోణంలో పరిష్కరించాల్సి ఉందన్నారు. కొల్లేరుపై కేంద్ర సంస్థల ఆదేశాలు, పర్యావరణం, కాంటూరు అంశాలపై సోమవారం సీఎం సమీక్ష నిర్వహించారు. కాంటూరు పరిధి వల్ల 3 లక్షల మంది ప్రజలు సమస్యలు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. కొల్లేరు కాలుష్యం కాకుండా డ్రైన్ వాటర్‌కు ట్రీట్‌మెంట్ జరగాలన్నారు. “కొల్లేరు నీటిని సముద్రంలోకి తీసుకెళ్లే ఉప్పుటేరులో ఆక్రమణలు తొలగించాలి. కొల్లేరు పరిధిలో 20 వేల ఎకరాల జిరాయితీ, డీ పట్టా భూములు ఉన్నాయి. కాంటూరు సమస్య ఉన్నందున ముందుగా వీరికి న్యాయం జరిగేలా చూడాలి. రాష్ట్ర ప్రతిపాదనలను సీఈసీ, సుప్రీంకోర్టు ముందుంచి వారిని ఒప్పించాలి. పర్యావరణంతోపాటు ప్రజలకూ న్యాయం జరిగేలా కార్యాచరణ ప్రారంభించాలి. 2033 నాటికి రాష్ట్రంలో పచ్చదనం 37శాతానికి, 2047 నాటికి 50శాతం పెరగాలి” అని చంద్రబాబు అన్నారు. ఈ నెల 5న కోటి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, కలెక్టర్లు పాల్గొనాలని ఆదేశించారు. బస్టాండు, రోడ్ల పక్కన, విద్యాసంస్థలు, ఆస్పత్రులు, ప్రభుత్వ కార్యాలయాల్లో ట్రీ గార్డులతో మొక్కలు నాటాలని సూచించారు.



### కమల్ హాసన్ వ్యాఖ్యలను

## రాజకీయం చేయొద్దు

- కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్
- కర్ణాటక, తమిళనాడు మధ్య స్నేహపూర్వక సంబంధాలు ఉండాలి
- ఈ విషయాన్ని రాజకీయం చేయాల్సిన అవసరం లేదు

## నిరూపిస్తే రాజీనామా చేస్తా?

### ఊర్సా భూముల కేటాయింపుపై జగన్‌కు లోకేష్ సవాల్



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి:**

ఉర్సా కంపెనీకి విశాఖపట్నంలో ఎకరం రూపాయికే భూములు కట్టబెట్టారని నిరూపిస్తే తాను మంత్రి పదవికి రాజీనామా చేస్తానని మాజీముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి మంత్రి నారా లోకేష్ సవాల్ విసిరారు. ఉర్సాకు ఎకరం రూపాయికే భూములు కట్టబెట్టారని వైఎస్ జగన్ తీవ్ర ఆరోపణలు చేశారని సామాజిక మాధ్యమం ఎక్స్‌లో సోమవారం విమర్శించారు. ఈ ఆరోపణ లు తప్పని తేలితే రాష్ట్రయువతకు క్షమాపణ చెబితేచాలని తెలిపారు. విశాఖపట్నంలోని ఐటి పార్క్ హిల్-3లో ఎకరం రూ.1కోటి చొప్పున 3.5ఎకరాలు కేటాయించామని మరోసారి స్పష్టంగా చెబుతున్నట్లు పేర్కొన్నారు. కాపులుప్పాడలో ఎకరం రూ.50లక్షల చొప్పున 56.36 ఎకరాలు కేటాయించామని తెలిపారు. వైసిపి ఐదేళ్ల పాలనలో ఒక్క కంపెనీ తీసుకురాకపోగా ఉన్న కంపెనీలను ఇతర రాష్ట్రాలకు తరిమేశారని విమర్శించారు.

**ప్రజల కోరిక మేరకే దుకాణాల ద్వారా రేషన్ పంపిణీ**

ప్రజల కోరిక మేరకే చౌకధరల దుకాణాల ద్వారా రేషన్ పంపిణీ విధానానికి శ్రీకారం చుట్టారనిపౌరసరఫరాల శాఖమంత్రి నాదెండ్ల మనోహర్‌ను మంత్రి నారా లోకేష్ అభినందించారు. ఇది పురోగమని విధానమని, పేదలకు సక్రమంగా నిత్యావసరాలు అందేలా చూడాలని కూటమి ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు.



## టర్కీ ఆర్థికం.. అతలాకుతలం

- 2024లో టర్కీ భారత్‌కు ఆయుధాలు, రక్షణ సామగ్రి ఎగుమతులపై రహస్య నిషేధం విధించినట్లు ఆరోపణలు
- ఈ చర్యలు భారత్-టర్కీ సంబంధాలను మరింత దిగజార్చాయి.
- టర్కీ యొక్క పాకిస్థాన్ అనుకూల వైఖరి దీనికి ప్రధాన కారణంగా చెప్పబడుతోంది
- భారత్ ఈ నిర్ణయం ద్వారా జాతీయ భద్రతను పరిరక్షించడంతో పాటు, టర్కీ యొక్క పాకిస్థాన్ మద్దతు వైఖరికి గట్టి సందేశం

# రేవంత్ అంత డబ్బు ఎక్కడ?

- అప్పులు పుట్టడం లేదని, తమను ఎవరు నమ్మడం లేదని ప్రతీ వేదిక మీద తన చేతకాని తనాన్ని ప్రదర్శిస్తున్న రేవంత్
- 6,200 కోట్ల రూపాయలతో హిమాచల్ ప్రదేశ్ లో తెల్ల ఏనుగు లాంటి హైడల్ ప్రాజెక్టు నిర్మాణానికి టీజీ జెన్ కో ను రంగం లోకి దింపడం ఇంకో తుగ్లక్ చర్య
- రెండు దశాబ్దాల కాలంలో ఒక్కరు కూడా కట్టేందుకు ముందు రాని ప్రాజెక్ట్ ను ఎందుకు నేడు తెలంగాణ ప్రభుత్వం చేపట్టవలసి వస్తోంది



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్**

రాష్ట్రంలో ప్రజలకిచ్చిన హామీలు అమలు చేయడం చేతకాని అసమర్థ రేవంత్ సర్కారు హిమాచల్ ప్రదేశ్ లో హైడల్ పవర్ ప్రాజెక్టు నిర్మాణానికి సిద్ధం కావడంపై బీఆర్ఎస్ నేత హరీష్ రావు విమర్శలు గుప్పించారు. అప్పులు పుట్టడం లేదని, తమను ఎవరు నమ్మడం లేదని ప్రతీ వేదిక మీద తన చేతకాని తనాన్ని ప్రదర్శిస్తున్న రేవంత్ కు 6,200 కోట్ల రూపాయలతో హిమాచల్ ప్రదేశ్ లో తెల్ల ఏనుగు లాంటి హైడల్ ప్రాజెక్టు నిర్మాణానికి టీజీ జెన్ కో ను రంగం లోకి దింపడం ఇంకో తుగ్లక్ చర్య తప్ప మరొకటి కాదన్నారు. హిమాచల్ లో హైడల్ ప్రాజెక్టు నిర్మాణ పనుల నుంచి మోసర్ బేర్ వంటి ప్రతిష్టాత్మక కంపెనీ పారిపోయినా, ఎన్టీపీసీ లాంటి కేంద్ర ప్రభుత్వరంగ కంపెనీ 3 ఏండ్ల తర్వాత సాధ్యం కాదని వదిలేసిన 510 మెగావాట్ల ప్లాంట్ ని కట్టేందుకు టీజీ జెన్ కో ఒప్పందం ఎందుకు - మిగతా3లో

## అంబులెన్స్ ఖర్చులకు ఆర్థిక సహాయం అందించిన టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులు కన్నన్



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 02:**
కుప్పం మండలం నాయనూరు పంచాయతీ ఎస్సీ కాలనీకి చెందిన సెల్వరాజు అనారోగ్యంతో బాధపడుతుండగా అతని కుటుంబ సభ్యులు వైద్య సేవల నిమిత్తం బాధితున్ని పిఇఎస్ ఆసుపత్రికి తరలించారు. బాధితున్ని పరీక్షించిన వైద్యులు మెరుగైన వైద్య సేవల నిమిత్తం తిరుపతి స్విమ్స్ ఆసుపత్రికి తీసుకెళ్లాల్సిందిగా సూచించారని కుటుంబ సభ్యులు తెలిపారు. సమాచారం అందుకున్న కుప్పం నియోజకవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులు కన్నన్ పిఇఎస్ ఆసుపత్రికి చేరుకుని, భాధితున్ని పరామర్శించారు. అనంతరం భాధితుని పరిస్థితిపై విచారించి, స్విమ్స్ ఆసుపత్రికి వెళ్లడానికి అంబులెన్స్ ఖర్చుల నిమిత్తం 5000 రూపాయలను బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. తమ పరిస్థితిని అర్థం చేసుకొని సాయం అందించిన కుప్పం నియోజకవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## మార్కెట్ కమిటీప్రమాణ స్వీకారోత్సవం



**పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 02:**
అన్నమయ్య జిల్లా పీలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పురం రామ్మూర్తి ప్రమాణ స్వీకారానికి ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి, అతిథిగా హాజరై ప్రమాణ స్వీకారోత్సవం చేయించారు. మార్కెట్ కమిటీకి మంచి పేరు తేవాలని అభివృద్ధి, చెందేలా చూడాలని ఆయన కు సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెన్నుపోటు దినోత్సవాన్ని విజయవంతం చేయండి



**పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్ 02:**
అన్నమయ్య జిల్లా పీలేరు ఈనెల 4వ తేదీ పీలేరు పట్టణం మదనపల్లి క్రాస్ నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు జరుగు వెన్నుపోటు దినోత్సవం ర్యాలీని జయప్రదం చేయాలని ఈ ర్యాలీలో మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్ర రెడ్డి పాల్గొంటారని వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ దండు జగన్మోహన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హబీబ్ భాషా, చక్రధర్, ద్వారక నాథరెడ్డి, మహిత, ఆనంద్, కాలనీ చిన్న షాకీర్, వెంకటరమణారెడ్డి, నాగరాజు, నాయక్, ఉదయ్, షాకీర్, మునీర్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పశువుల దానా పంపిణీ...

**వీ.కోట,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్ 02:**



వీకోట మండలంలోని పలు గ్రామ సచివాలయాలలో పాడి రైతులకు పశువుల దానాలు పంపి ణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీ. కోట మండల తెలుగుదేశం పార్టీ అధ్య క్షులు ఎయం రంగనాథ్, మండల క్లస్టర్ ఇన్చార్జ్ రాంబాబు, ఆయా గ్రామాలలోని కూటమి ప్రభుత్వ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వెన్నుపోటు దినం పోస్టర్ల ఆవిష్కరణ



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 02:**
చౌడేపల్లి నియోజకవర్గంకేంద్రం పుంగనూరులో ఈనెల 4న వైకాపాఆధ్వర్యంలో తలపెట్టిన వెన్నుపోటు దినం పోస్టర్లను సోమవారం చౌడేపల్లిలోఆవిష్కరించారు. మండల వైసీపీఅధ్యక్షుడు నాగభూషణ రెడ్డి,ఈ సందర్భంగా ప్రసంగిస్తూ కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎమ్మెల్యేలు మాజీమంత్రులపైన అక్రమంగా కేసులు బనాయిస్తున్నారని, అలాంటి చర్యలకు పాల్పడరాదని అన్నారు. ప్రభుత్వం ఎన్నికలసమయంలలో ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చాకవిస్మరించిందని అన్నారు. అనంతరం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో జడ్పిటిసి దామోదర్ రాజు,ఎంపీపీ గాజుల రామ్మూర్తి, మండల ఉపాధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, మాజీఎంపీపీ రుక్మిణమ్మ, మాజీ సింగిల్ విండో అధ్య క్షుడు రవిచంద్ర రెడ్డి, చిత్తూరు రాజంపేట పార్లమెంటరీ నియో జకవర్గాల వైకాపా అధ్యక్షుడు మిద్దింటి కిషోర్, కాటిపేరు రాజా, సంగారెడ్డి కృష్ణా రెడ్డి, వెంకటరమణ బాబు షంషీర్, శంకరప్ప, వెంకటరమణ అల్తాఫ్ ఓబులేసు సుబ్రమణ్యం, వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### టిడిపి మండలాధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డిచే

## పశువుల దానా పంపిణీ



**చౌడేపల్లి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్ 02:**
చౌడేపల్లి మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డిచే స్థానిక పశువైద్యశాల వద్ద పశువుల దానాలు పంపిణీ చేశారు. పాడి పరిశ్రమ అభివృద్ధి కోసం ప్రభుత్వం దానాలు పంపిణీ, చేస్తుందని రైతులు 50 శాతం సబ్సిడీతో రూ 555లు చెల్లించి, దానాలు తీసుకుని వెళ్ళవచ్చును అన్నారు. సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి పవన్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఆవుల రామచంద్ర బాబు నాయుడు, గిరిరాజు, సుబ్రహ్మణ్యం రాజు సిబ్బంది, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌ను యోగాంధ్రగా మార్చేద్దాం రండి

### డా.యం.ఉమేష్ రావు.



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్02:**
శ్రీకాళహస్తి గత వైసిపి ప్రభుత్వంలో అనునిత్యం భయంతో, ఒత్తిడితో నలిగిన రాష్ట్ర ప్రజలకు ఉపశమనం కలిగించే విధంగా ఆంధ్రప్రదేశ్‌ను యోగాంధ్రగా మార్చేందుకు ప్రజలంతా ముందుకు రావాలని తెలుగుదేశంపార్టీ,బిసివిభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం. ఉమేష్ రావు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ యోగ దినోత్సవం అయిన జూన్ 21 న సుమారు రెండు కోట్ల మంది యోగాసనాలు వేసేలా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డు నాయకత్వంలో రాష్ట్రప్రభుత్వం నెల రోజుల పాటు నిర్వహిస్తు న్న యోగాంధ్ర యాప్ లో తమ పేరు రిజిస్ట్రేషన్ చేసుకో మని స్థానిక ప్రజలను కలిసి, వారికి వివ రిస్తున్న 18 వ వార్డు సచివాలయ పరిపాలనా కార్యదర్శి ఝాన్సీ తదితరులు. తీవ్ర మైన ఒత్తిడిని ఎదుర్కొంటున్న వారికి అటు మానసికంగా, ఇటు శారీరకంగా సాంత్వన చేకూర్చే యోగా సాధన అనేది ప్రతీ ఒక్కరి దినచర్యలో భాగం కావాలని పిలుపునిస్తూ,యోగాను సాధన చేయడం ద్వారా శక్తి,ఏకాగ్రత పెంచుకోచ్చని తెలిపారు.జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించాలన్న ప్రధాని మోదీ కోరిక మేరకు, మనందరి పై నమ్మకంతో చరిత్ర సృష్టించేలా యోగాడే నిర్వహిస్తామని నరేంద్ర మోడీకి మాట ఇచ్చిన చంద్రబాబు నాయుడు కి మన మంతా అండగా నిలబడి,జూన్ 21 నాడు విశాఖలో ప్రధాని పాల్గొనే యోగా కార్య క్రమాన్ని విజయవంతం చేయాలని పిలు పునిచ్చారు. ఇంతకు ముందు గుజరాత్ లో 1.53 లక్షల మందితో యోగా నిర్వహించిన రికార్డును తిరగరాసేలా యోగాడే రోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా 2 కోట్ల మంది యోగాలో పాల్గొనేలా చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి, వన్నియకుల క్షత్రియ సంక్షేమ మరియు అభివృద్ధి డైరెక్టర్ మిన్నల్ రవి,బిసి విభా గం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా. యం.ఉమేష్ రావు, తిరుపతి పార్లమెంటు నాయకులుపేట బాలాజీ రెడ్డి, శ్రీకాళహస్తి నియోజకవర్గ అధ్యక్ష, ప్రధానకార్యదర్శి దొరైరాజ్ రెడ్డి,మునిరాజా యాదవ్, శ్రీకాళ హస్తి మండల నాయకుడు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయుని కుటుంబానికి ఆర్థిక సాయం



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 02:**
శ్రీకాళహస్తి పట్టణంలో అంకాలమ్మ హెల్పింగ్ హ్యాండ్ అన్నదాన గ్రూప్ ఆధ్వర్యంలో వార్త రిపోర్టర్ మెహర్ ఆకస్మిక మరణంతో చాలా బాధాకరమని అన్నారు. మెహర్ అమ్మ పరామర్శించి అంకాలమ్మ హెల్పింగ్ హ్యాండ్ వార్త మెహర్ కుటుంబానికి 6000 రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో యశ్వంతరావు, హరిహర కుమార్, కాంతి కుమార్, నాగులపల్లి శివకు మార్ రెడ్డి, రాఘవేంద్ర , సత్య నారాయణ,సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## పసుపులేటి హరిప్రసాద్ను సన్మానించిన జనసేన నాయకులు

**వరదయ్యపాలెం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 02:**
పసుపులేటి హరిప్రసాద్ను సత్యవేడు నియోజకవర్గంలోని పలువురు జనసేన నాయకులు సన్మానించారు. సోమవారం విజయవాడలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హస్త కళాకారుల చైర్మన్గా పసుపు లేటి హరిప్రసాద్ పదవి ప్రమాణం చేశారు. ఈ నేపథ్యంలో సత్యవేడు నియోజకవర్గం జనసేన నాయకులు, కానాల బాలమురళీకృష్ణ, ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి తడ శ్రీనివాసులు, పసుపులేటి విజయ్ కుమార్ తదితరులు విజయవాడ హస్త కళాకారులు లేపాక్షి కార్యాలయంలో నూతనంగా పదవి ప్రమాణం చేసిన పసుపులేటి హరిప్రసాద్ను కలిసి సాలువ కప్పి పూలమాలతో సత్కరించారు.

### ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్‌కు

## రంగు దిద్దిన బీజేపీ నాయకులు.

**వరదయ్యపాలెం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 02:**




వరదయ్యపాలెం మండలంలో బత్తల వల్లం గ్రామం ప్రధాన రహదారి వద్ద రోడ్డు ప్రమాదాలను నివారించడానికి బీజేపీ నాయకులు అన్వేష్ సామాజిక బాధ్యతగా ముందుకు వచ్చారు.స్థానిక శ్రీకాళహస్తీ–చెన్నై రహదారిపై ఉన్న స్పీడ్ బ్రేకర్ (వేగ నిరోధకాలు)కు స్పష్టత కల్పించడానికి వారు రంగులు వేసి చూపించి ప్రజల ప్రశంసలు పొందారు.ఈ సందర్భంగా బీజేపీ నేత, విజిలెన్స్ అండ్ మానెటరింగ్ కమిటీ మెంబెర్ గుత్తి త్యాగరాజు మాట్లాడుతూ, "రహదారులపై స్పీడ్ బ్రేకర్‌లు స్పష్టంగా కనిపించక పోవడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని, దీనిని దృష్టిలో ఉంచుకుని రంగులు వేసి డ్రైవర్లకు హెచ్చరికగా ఉండేలా చర్యలు చేపట్టడం" జరిగింది అని తెలిపారు. స్థానికులు కూడా ఈ కార్యక్రమాన్ని ప్రశంసిస్తూ, ఇలాంటి సామాజిక చైతన్యంతో రబీజేపీ నాయకులు ముందు రావడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమానికి బీజేపీ నాయకుడు తిరుపతి జిల్లా ఎస్ సి మోర్చా కార్యదర్శి యెల్ల అన్వేష్, బీజేపీ నాయకుడు కామిరెడ్డి రాఘవరెడ్డి సహాయ సహకారం అందించారు.డీవీఎంసీ మెంబెర్,బీజేపీ నేత గుత్తి త్యాగరాజు, రాఘవరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ చర్యతో స్పీడ్‌బ్రేకర్‌లు స్పష్టంగా కనిపించ దంతో ప్రమాదాల నివారణకు అవకాశముందని స్థానికులు భావిస్తున్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది వెంకటేష్, ఎల్లయ్య పాల్గొన్నారు.

## త్వరలో వేరుచెనగ కాయల పంపిణీ పండగ

**వీ.కోట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 02:**




ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఖరీఫ్ 2025 సీజన్‌కు సంబంధించి వి.కోట మండలానికి 13461 క్వింటాళ్ల వేరు శనగ విత్తనములు రకం 6 కె, విత్తన కాయలను మండలంలోని 22 రైతు సేవా కేంద్రాలలో పంపిణీ కొరకు సిద్ధంగా ఉంచడం అయినది. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒక కేజీ వేరుశెనగ ధర 93 రూపాయల కాగా, రాయితీ 37.20 రూపాయల ఫోను రైతు చెల్లించాల్సింది ఒక కేజీకిగాను 55. 80 రూపాయలు, అనగా ఒక బస్తా 30 కేజీలు పూర్తి ధర 2790 రూపాయలుగాను, రాయితీ 1116 రూపాయలు ఫోను, ఒక్కో బస్తాకు 1674 రూపాయలు రైతు చెల్లించాలి. ఈ కార్యక్రమాన్ని ఈ నెల 4వ తేదీ నుండి మండలంలో ప్రారంభిస్తారు. 4 తేదీ బైరుపల్లి, బోడిగుడ్లపల్లి, చింతమాకులపల్లి, గోనుమాకల పల్లి, కుంబార్ల పల్లి, మద్దిమకులపల్లి, ముదరందొడ్డి, పడగలకుప్పం, పాముగానిపల్లి, పెద్ద భరణిపల్లి, తోటకనుమ, 5వ తేదీన కొంగాటమ్, నర్నపల్లి, బోయ చిన్నగనపల్లి, సుద్దల కుప్పం, యాలకులు, 6తేదీన జవనపల్లి, పట్రాపల్లి, శివుని కుప్పం, వీకోట, ఓగు, 9వ తేదీన కృష్ణాపురం. రైతుసేవ కేంద్రాలలో వేరుశనగ విత్తనకాయల పంపిణీ ప్రారంభించ బడునని మండలంలోని రైతులు తమ తమ సేవా కేంద్రాలలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి, దీనికిగాను రైతుపట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు, ఆధార్ కార్డు లింక్ అయిన మొబైల్ నెంబరు రైతు తీసుకురావాలని ఒక్క రైతుకు ఒక్క బస్తా వేరుచెనగా కాయాలు మాత్రమే ఇవ్వబడునని, తీసుకున్న ప్రతి రైతు వేరుశనగ పంట తప్పనిసరిగా చాగుచేస్తామని ధ్రువీకరణపత్రం ఇవ్వాలని వ్యవసాయ శాఖ అధికారులు కోరిరు.



## యోగాంధ్రకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్




**పెనుమూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్ 02:**
జిడి నెల్లూరునియోజకవర్గం పెనుమూరు మండలం పులిగుండు వద్ద సోమవారం ఉ 7 గం.ల నుండి ఉ.8గం.ల వరకు జిల్లా పర్యాటకశాఖ ఆధ్వర్యలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమమునకు ముఖ్యఅతిథులుగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు వీరితో పాటు, జిల్లా పర్యాటకశాఖ అధికారి గౌరీ, చిత్తూరు ఆర్‌డిఓ శ్రీనివాసులు వివిధ శాఖల అధికారులు, మండల స్థాయి అధికారులు, మహిళలు ఎస్.వి.సెట్ మెడికల్ కాలేజ్ విద్యార్థులు, పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

### టిడిపి యువనేత నాగమల్లి దుర్గాప్రసాద్



**శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్02:**
శ్రీకాళహస్తి ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని టీడీపీ యువనాయకుడు, మాజీ కౌన్సిలర్ మీడియా కోఆర్డినేటర్ నాగమల్లి దుర్గాప్రసాద్ అన్నారు. సోమవారం పట్టణంలోని 23వ వార్డు పరిధిలోని చౌక దుకాణం వద్ద ప్రజలకు బియ్యం, చక్కెరను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో ఎండీయూ వాహనాల ద్వారా ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేశారన్నారు. అది ప్రజలకు మేలు చేయకపోగా కష్టాలను తెచ్చిపెట్టిం దన్నారు. గత ప్రభుత్వం ఎండీయూ వాహనాల ద్వారా రేషన్ సరుకులను ఇంటింటికి అందజే స్తామని చెప్పిందన్నారు. అయితే అది మాటలకే పరిమితం అయిందన్నారు. ఎండీయూ వాహ నాలు వీధి చివరన పెట్టుకోవడంతో కార్డుదారులు అక్కడికి పరుగులు తీయాల్సి వచ్చేదని తెలిపారు. వేచి చూసి నిత్యావసర సరుకులు తీసుకోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఆ వాహనం ఎపుడు వస్తుందో తెలియని ప్రజలు తమ జీవనాధారం మాను కుని గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొందనిచెప్పారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎండీయూ వాహనాలను రద్దు చేసి పాత రేషన్ విధానానికి శ్రీకారం చుట్టిందన్నారు. దీంతో ప్రజలు 1 నుంచి 15వ తేదీలోపు ఉదయం 8 నుంచి 12 గంటల వరకు, సాయంత్రం 4 నుంచి 8గంటల వరకు ఎపుడైనా బియ్యం తదితర వస్తువులను తీసుకునే వెసలుబాటు లభించిందన్నారు. ఇక దివ్యాంగులు, వృద్ధులకు 1 నుంచి 5వ తేదీలోపు మధ్యా హ్నం 12 నుంచి 4గంటల లోపు ఇంటి వద్దకే నిత్యావసర సరుకులు అందించేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. దీంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. అనంతరం ఆయన కార్డుదారులకు నిత్యావసర సరుకులను అందజేశారు. ప్రజలు కూటమి ప్రభుత్వానికి, ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువ నాయకులు ఎన్. వినయ్‌కుమార్, రేషన్ డీలర్, వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ డైరెక్టర్ కిషోర్ కుమార్ నాయుడుకు ఘన సన్మానం

**పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 02:**



అన్నమయ్య జిల్లా పీలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా ప్రమాణ స్వీకారంచేసిన కిషోర్ కుమార్ నాయుడుకు టిడిపి బిసి సాధికారిక కమిటీ పాల ఎకిరి రాష్ట్ర కన్వీనర్ గుట్టబాబు అభినం దించారు. ఈ కార్యక్రమంలో ఇస్మాయిల్ మహబూబ్ బాషా పాల్గొన్నారు.

## వాహన చట్టాలపై అవగాహన సదస్సు

**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, జూన్02:**



శ్రీకాళహస్తి ప్రతిరోజు వాహన చట్టాలపై శ్రీకాళహస్తి ప్రజలకు,యువకులకు టూ టౌన్ సిఐ నాగార్జున రెడ్డి, సిబ్బంది అవగాహన కల్పించడం జరిగింది. వాహనదారులు ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్సు ఇన్సూరెన్స్ కలిగి ఉండాలి. హెల్మెట్, సీట్ బెల్టు ధరించని వారిపైన, వాహన చట్టాలు ఉల్లంఘించిన వారిపై భారీ జరిమానాలు, కేసులు నమోదు చేయడం జరిగింది. మద్యంతాగి వాహనం నడిపిన వారిపై కేసులు నమోదు చేసి వాహనాలను జప్తు చేయడం,కోర్టు ముందు హాజరపరచడం జరిగింది. గతంలో ఆన్లైన్ ద్వారా జరిమానా విధించినటువంటి వాహనదారులు మీసేవ సెంటర్ల ద్వారా కట్టవలెను.ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల ఆకాంక్షలు తీర్చేపని చేపట్టాం

**హైదరాబాద్**

విద్యార్థులు, యువకులు, మహిళలు, మేధావులు, కవులు, కళాకారు లు, సకలజనులు ఉద్యమించి ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చుకున్న రోజు నేడు, నేడు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డిశుభాకాంక్షలు తెలియజేశారు. గత పదేళ్లలో గాడితప్పిన వ్యవస్థలను గాడిన పెట్టాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. ప్రజా ఆకాంక్షల్ని నెరవేర్చడానికి ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. రాష్ట్ర ప్రజల కలను నిజం చేసిన సోనియా గాంధీకి కృతజ్ఞతలు తెలుపుతూ తెలంగాణ అమర వీరులకు ఘన నివాళులు అర్పించారు. పరేడ్ గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'రాష్ట్రం ఏర్పడి పదేళ్లు గడిచినా ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు. అందుకే ప్రజలు ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారు. డిసెంబర్ 7, 2023న మేం బాధ్యతలు స్వీకరించిన క్షణం నుంచి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే చర్యలు చేపట్టాం. మేం బాధ్యతలు చేపట్టే నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తమైంది. వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయి. జరిగిన తప్పిదాలను సరిదిద్ది రాష్ట్రాన్ని గాడిన పెట్టాల్సిన బాధ్యత తమపై ఉందని, ఇది నల్లేరుపై నడక కాదని మాకు తెలుసు అన్నారు. గత పదేళ్లలో నిర్వీర్యమైన వ్యవస్థలను - మిగతా3లోఒక్కొక్కటిగా చక్కదిద్దుతున్నాం. నిర్లక్ష్యానికి గురైన యూనివర్సిటీలకు వీసీలను నియమించాం. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ుఉఖూఅ)ను ప్రక్షాళన చేసి పోటీ పరీక్షలు నిర్వహిస్తున్నాం. విద్యా కమిషన్, వ్యవసాయ కమిషన్ ఏర్పాటు చేసుకున్నాం. సమాచార కమిషనర్లను, లోకాయుక్త, ఊఖీఅ సభ్యులను నియమించుకుని, వ్యవస్థలు స్వతంత్రంగా పనిచేసేలా చర్యలు తీసుకున్నాం' అన్నారు. 'కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలనే ఉక్కు సంకల్పం తీసుకున్నాం. మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇందిరా మహిళా శక్తి మిషన్ పాలసీని ఆవిష్కరించుకున్నాం. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో తొలి ఏడాదిలోనే రూ.21వేల కోట్లు సున్నా వడ్డీ రుణాలను పంపిణీ చేశాం. అదానీ, అంబానీలతో పోటీ పడేలామహిళా స్వయం సహాయక సంఘాలతో సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయించాం. పెట్రోల్ బంకులు, పాఠశాలల నిర్వహణ, యూనిఫాంల కుట్టుపనితో పాటు మహిళా శక్తి క్యాంటీన్లను నిర్వహించేలా మహిళలను ప్రోత్సహిస్తున్నాం. వారి ఉత్పత్తులను విక్రయించేందుకు హైటెక్ సిటీ పక్కన శిల్పారామంలో 100 ఇందిరా మహిళా శక్తి స్టాళ్లను ఏర్పాటు చేశాం. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాం, ఆ బస్సులకు వారిని యజమానులుగా మార్చే కార్యక్రమాలను చేపట్టాం. మహిళా సంఘాల ద్వారా 600 బస్సులు కొనుగోలు చేయించి.. ఆర్టీసీకి అద్దెకు ఇవ్వాలని చూస్తున్నాం. ఇప్పటికే 150 బస్సులను వారికి అందజేసి రాష్ట్ర ఆర్థిక నిర్మాణంలో మహిళలను భాగస్వాములను చేస్తున్నాం. మహాలక్ష్మి పథకం ద్వారా రూ.500లకే వంట గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నాం.స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులకు క్యూ ఆర్ కోడ్ తో కూడిన ప్రత్యేక కార్డులు అందజేయాలని నిర్ణయించాం. వారికి ప్రతీ సంవత్సరం ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి హెల్త్ ప్రొఫైల్ వివరాలతో పాటు పూర్తి వివరాలను ఆ కార్డులో పొందుపరుస్తాం. రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోంది. రూ.2లక్షల రుణమాఫీ చేసి రైతులను రుణ విముక్తులను చేశాం. కేవలం ఎనిమిది నెలల్లో 25లక్షల, 35వేల,964 మంది రైతులకు రూ.20,617 కోట్లు రుణమాఫీ చేసి అన్నదాతల రుణం తీర్చుకున్నాం. రూ.15,333 కోట్లతో రైతులకు 24గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం.



రైతు భరోసా పథకం కింద రైతులకు పెట్టుబడి సాయాన్ని ఎకరాకు రూ.12వేలకు పెంచాం. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంతో భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబానికి ఏడాదికి రూ.12వేలు అందిస్తున్నాం. వరి ధాన్యానికి మద్దతు ధరతో పాటు సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తున్నాం. దీంతో 275 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తితో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్ గా నిలిచింది. పెరిగిన ధాన్యం ఉత్పత్తికి తగినట్టుగా రాష్ట్రవ్యాప్తంగా 8వేలకు పైగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశాం. భూ వివాదాలు లేని తెలంగాణ లక్ష్యంగా భూ భారతి-2025 చట్టాన్ని తీసుకువచ్చాం. భూ హక్కుల రికార్డులు పక్కాగా నిర్వహించి, భూ యజమానులకు భరోసా కల్పిస్తున్నాం. అధికారంలోకి వచ్చిన16నెలల్లోనే 60వేలకు పైగా ఉద్యోగ ఖాళీలను భర్తీ చేసి, నియామక పత్రాలను అందించాం. డీఎస్సీ ప్రకటించి 10వేల మందికి పైగా ఉపాధ్యాయులను నియమించాం. సివిల్స్ పరీక్షలకు సిద్ధమవుతున్న వారికి ఆర్థిక ఇబ్బందులు లేకుండా ఒక్కొక్కరికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం చేస్తున్నాం. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీని ఏర్పాటు చేసి యువతకు నైపుణ్య శిక్షణ ఇస్తున్నాం.వచ్చే ఒలింపిక్స్ లక్ష్యంగా స్పోర్ట్స్ యూనివర్శిటీని ఏర్పాటు చేస్తాం.మెరుగైన విద్య వ్యవస్థ ఏర్పాటుకు సమగ్ర విధానాన్ని రూపొందించాలని కమిషన్ ను ఆదేశించాం. ప్రభుత్వ గురుకులాలు, హాస్టల్స్ లో మెస్ చార్జీల సమస్యను పరిష్కరించాం. గతంలో ఎప్పుడూ లేని విధంగా డైట్ చార్జీలను 40శాతం, కాస్మోటిక్ చార్జీలను 200 శాతం పెంచాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులంతా ఒకే ప్రాంగణంలో చదువుకునేలా యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నాం. తొలి దశలో రూ.11,600 కోట్లతో 58 యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం చేపట్టాం. వందేళ్లకు పైగా చరిత్ర కలిగిన ఉస్మానియా ఆసుపత్రికి పూర్వ వైభవం తీసుకువస్తున్నాం. 30 ఎకరాల్లో రూ.2,700 కోట్లతో కొత్త ఉస్మానియా ఆసుపత్రి భవనాలను నిర్మిస్తున్నాం. ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యం.

**రిజర్వేషన్లు, కుల గణన**

బీసీలకు స్థానిక సంస్థల్లో, విద్య, ఉద్యోగాలలో 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తాం. శాస్త్రీయంగా కులగణన నిర్వహించి బీసీల లెక్క 50.36 శాతంగా తేల్చాం. బీసీల రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతున్నాం. శాసనసభ శాసన మండలిలో బిల్లులు ప్రవేశపెట్టి ఆమోదించుకున్నాం. తెలంగాణ బాటలోనే కేంద్ర ప్రభుత్వం నడుస్తోంది. ఎస్సీ ఉపకులాలవర్గీకరణపై ఇచ్చిన మాట నిలబెట్టన్నాం. ఎస్సీ ఉప కులాను మూడు గ్రూపులుగా విభజించి చట్టబద్దత కల్పించాంనిరుపేదల కోసం ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు ఆర్థిక సాయం అందిస్తున్నాం. నియోజకవర్గానికి 3500 ఇండ్లు. రూ.22,500 కోట్లతో 4లక్షల 50వేల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి తీరుతాం. మే 20 నాటికి 5,364 ఇందిరమ్మ లబ్దిదారులకు 53కోట్ల 64లక్షల రూపాయలు నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో జమచేసాం. తెలంగాణలో మూడు కోట్ల మంది సన్న బియ్యం పథకం ద్వారా లబ్ది పొందుతున్నారు. దావోస్, సింగపూర్, జపాన్ లాంటి దేశాల్లో పర్యటనల ద్వారా 3లక్షల కోట్లకుపైగా పెట్టుబడులకు ఒప్పందాలు కుదుర్చుకున్నాం. ఐటీ దిగ్గజాలైన గూగుల్, మైక్రోసాఫ్ట్, హెచ్.సీ.ఎల్, కాగ్నిజెంట్ వంటి పెద్ద పెద్ద కంపెనీలు హైదరాబాద్ లో తమ సంస్థలను విస్తరిస్తున్నాయి.

# బీజేపీ నేతల ఒళ్ళంతా కుట్రలు.. కుతంత్రాలు

**హైదరాబాద్:** త్యాగాల కుటుంబం నుండి వచ్చిన రాహుల్ గాంధీ పై లేనిపోనివి మాట్లాడుతున్న బిజెపి నేతలు ఆయనకు భేశరథితూగా క్షమాపన చెప్పాలని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, జగ్గారెడ్డి డిమాండ్ చేసారు. సోమవారం గాంధీ భవన్లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ పుల్వామా దాడి తర్వాత కేంద్ర లోని . బీజేపీ ప్రభుత్వం షాక్ లో ఉందన్నారు. పుల్వామా దాడి వివరాలు అడిగితే . రాహుల్ గాంధీ ని కిషన్ రెడ్డి...బండి సంజయ్ లు...రాహుల్ గాంధీని విమర్శిస్తున్నారు . పాకిస్తాన్ మిలిటెంట్లు దేశంలోకి చొరబడి..26 మంది నీ కాల్చి చంపారు . ప్రధాని మోదీ...రాహుల్ గాంధీ అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా రాహుల్ గాంధీపై విమర్శలు కాశ్మీర్ లోకి ఉగ్రవాదులు వచ్చి పార్క్ లో 26 మందిని కాల్చేంత వరకు కేంద్ర ఇంటలిజెన్స్ ఏం చేసిందో జవాబు చెప్పాలని కిషన్ రెడ్డి...సంజయ్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు. మోడీ దేశానికి ఇప్పటి వరకు ఎందుకు సమాధానం చెప్పలేదు మీరు నిద్రావస్థలో ఉండి...రాహుల్ గాంధీ పై విమర్శలు చేస్తూ...డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నారు.దీనికి సమాధానం చెప్పకుండా మాట్లాడితే ప్రతిఘటిస్తాంతప్పులు మీరు చేసి..ప్రతిపక్ష నాయకుడి పై నిందలా..?జ్ఞానం ఉండి... అజ్ఞానులు గా మాట్లాడుతున్నారు.యుద్ధం జరుగుతుంటే... పాకిస్తాన్ ను ఓడిస్తారు మోదీ అనుకున్నారు ప్రజలు. సడన్ గా యుద్ధం ఆగిపోయింది అని బ్రేకింగ్ లు వచ్చాయి . మోడీ ప్రకటన చేస్తారు అనుకుంటే ట్రంప్ ప్రకటన వచ్చింది మోడీ యుద్ధం చేయండి మీ వెనక మేము ఉంటాం అని రాహుల్ గాంధీ చెప్పారు . ట్రంప్ ఇండియా..పాకిస్తాన్ యుద్ధం ఆపినట్టు ప్రకటించారు . రాహుల్ గాంధీపై పెద్ద పెద్ద




మాటలు మాట్లాడుతున్నారు దేశ ప్రజలకు యుద్ధం ఆగినట్టు మోడీ చెప్పాల్సింది ...ట్రంప్ చెప్పినందుకు మీకు సిగ్గ అనిపించడం లేదా..? అని ప్రశ్నించారు.కాంప్రమైజ్ మీరు అయ్యి...మా నాయకుడిని నిందిస్తారా..?ఎప్పుడైతే ట్రంప్ ప్రకటన చేశాడో... ఇందిరాగాంధీ సోషల్ మీడియా లో తెరపైకి వచ్చారు ట్రంప్ మాటలకు మోదీ తలొగ్గడం ఏంటని ప్రజలు వ్యతిరేకించారు ఇందిరా గాంధీ హయంలో అమెరికా జోక్యం చేసుకునే ప్రయత్నం చేసినా.. ఎవరి జోక్యం అవసరం లేదు అని చెప్పిందిప్రధాని మోడీ.. వాజ్ పాయ్ బర్త్ డే రోజు దేశంలో లేకుండా పాకిస్తాన్ వెళ్లలేదా..?అదే రోజు పాకిస్థాన్ ప్రధాని నవాజ్ షరీఫ్ ఇంటికి వెళ్ళి..నవాజ్ షరీఫ్ తల్లి కాళు ళ్ళ మొక్కలేదా..?వీటికి సమాధానం చెప్పాలి..చెప్పా పెట్టకుండా వాజ్ పాయి బర్త్ డే రోజు పాకిస్థాన్ వెళ్ళడం సమంజసమేనా..?కిషన్ రెడ్డి..సంజయ్ లు దీనికి సమాధానం చెప్పాలని జగ్గ రెడ్డి డిమాండ్ చేసారు. అప్పుడు రాహుల్ గాంధీ గురించి మాట్లాడండి రాహుల్ గాంధీ నాయనమ్మ ఇందిరాగాంధీ సాహసం ముందు బీజేపీ నేతలు ఎంత..? మోడీ చేసిన తప్పులకు మొఖం ఎక్కడ పెట్టుకుంటారువాజ్ పాయ్ పార్లమెంట్ లోనే దుర్గా మాత గా పోల్చారు370 ఆర్టికల్ మోడీ తీసేశాడు.. మళ్ళీ ఎందుకు వచ్చింది ఉగ్రవాదంమూడు సార్లు పాకిస్థాన్ ను తిట్టే ప్రధాని అయ్యాడు..26 మందిని చంపినోడు ఎక్కడో తెలుసుకోలేదు.. సిగ్గు అనిపించడం లేదా కిషన్ రెడ్డిబీజేపీ వాళ్లు చేసే ర్యాలీ లు ఎందుకో ట్రంప్ కే తెలియాలితెలంగాణ లో ఉన్న బీజేపీ నేతలకు తలకాయ ఉంది కానీ బేజా లేదు బీజేపీ నేతల ఒళ్ళంతా కుట్రలు..కుతంత్రాలు ఉంటాయి

# డ్రైవింగ్ స్కూల్స్ దందా

**నల్గొండ :** కారు అంటే ప్రతి ఒక్కరికి నడపాలని ఉంటుంది. అందుకే ఉద్యోగులు, యువత, గృహిణులు డ్రైవింగ్ నేర్చుకునేందుకు ఆసక్తి కనబరుస్తుంటారు. దీన్ని అదునుగా చూసుకొని నల్లగొండ జిల్లాలో డ్రైవింగ్ శిక్షణా కేంద్రాలు రెచ్చిపోతున్నాయి. ఇష్టానుసారం ఫీజులు వసూలు చేస్తున్నారు. డ్రైవింగ్ నేర్పిస్తే రూ.4 వేలు నుంచి రూ.5 వేలు వసూలు చేస్తున్నారు. లైసెన్స్ ఇప్పిస్తామని చెప్పి అదనంగా మరో రూ.3 వేలు నుంచి రూ.4 వేలు వరకు వసూలు చేస్తున్నారు. వాస్తవంగా చెప్పాలంటే లైసెన్స్ ఇచ్చే అధికారం శిక్షణ కేంద్రాలకు లేదు. ఆర్డీఏ కార్యాలయంలో పెట్టే పరీక్షలో ఇబ్బంది లేకుండా ఉండేందుకు తామే ఇప్పిస్తామంటూ నిబంధనలకు విరుద్ధంగా డబ్బులు వసూలు చేస్తున్నారు. ప్రస్తుతం నల్లగొండ జిల్లాలో ఉన్న అన్ని డ్రైవింగ్ స్కూళ్లలో ఇదే తంతు జరుగుతుంది.డ్రైవింగ్ స్కూళ్లలో చేరేవారికి 20 రోజు లు వివిధ రకాల అంశాల్లో శిక్షణ ఇవ్వాలి. మొదట సి మ్యులేట్ప నేర్పించడంతో పాటు తరగతిలో పాఠాలు బోధించాలి. చివరి దశలో మాత్రమే వాహనంలో కూర్చోబెట్టి ప్రాక్టికల్ శిక్షణ ఇస్తారు. కానీ జిల్లాలో చాలా శిక్షణ కేంద్రాల్లో ఇవేమీ పాటించట్లేదు. వారం నుంచి 10 రోజుల పాటు రహదారులపై స్టీరింగ్ అప్పగించి తిప్పుతున్నారు. చాలా తక్కువ సమయంలో ఎక్కువ మందికి నేర్పిస్తున్నారు.ఆర్టీఏ కార్యాలయంలో ఎలాంటి పరీక్ష పెట్టకుండా డబ్బులకు ఆశపడి లైసెన్సు ఇప్పిస్తున్నారు. శిక్షణ ఇచ్చే ముందు రవాణా శాఖ అనుమతి కలిగిన రిజిస్టర్డు నంబరు వాహనాన్ని వినియోగించాలి. కానీ చాలా చోట్ల ఫిట్నెస్ లేని వాటిని రోడ్డెక్కిస్తున్నారు. నంబరు ప్లేట్ లేనివి, కాలపరిమితి తీరిన వాటిపై శిక్షణ ఇస్తున్నారు. ఒకే వాహనానికి అనుమతి ఉంటే రెండు, మూడు కార్లకు బోర్డులు పెట్టి శిక్షణ ఇస్తున్నారు.కరోనా తర్వాత ప్రైవేట్ వాహనాల వినియోగం అధికమైంది. కార్ల అమ్మకాలు భారీగా పెరిగా యి. ఇటీవలె కాలంలో ఆడా, మగ తేడా లేకుండా డ్రైవింగ్ నేర్చుకుంటున్నారు. దీన్ని ఆసరాగా చేసుకొని శిక్షణ కేంద్రాల నిర్వాహకులు వ్యవహరిస్తున్నారు.పూర్తి స్థాయిలో నడవడం నేర్పకుం డానే, భద్రతా సూచికలపై అవగాహన కల్పించకుండానే లైసెన్సు ఇప్పిస్తున్నారు. వాహనాన్ని ఎలా నడపాలని మాత్రమే చెబుతూ రహదారి నిబంధనలపై పూర్తి స్థాయిలో చెప్పట్లేదు. ఈ కారణంగా ఇటీవల కాలంలో రహదారి ప్రమాదాలు పెరుగుతున్నాయి.అనుమతి పొందిన డ్రైవింగ్ స్కూళ్లలో శిక్షణ ఎలా ఇస్తున్నారు. డ్రైవింగ్కు వినియోగిస్తున్న వాహనాల స్థితి, ఫీజుల తీరుపై రవాణా శాఖ అధికారులు నిఘా పెట్టాలి. జిల్లాలో ఎక్కడా ఇలాంటి తనిఖీలు జరగడం లేదు. దీంతో శిక్షణ ఇస్తున్నవారు విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నారు. రికార్డుల్లో పేర్కొన్న నంబరు కలిగిన వాహనం రోడ్లపై కనిపించదు. శిక్షణ కేంద్రాలను ఆన్లైన్ చేయకపోవడం నియంత్రనణ చేయడం లేదు.కొన్ని డ్రైవింగ్ స్కూళ్లలో అనుమతి గడువు దాటినా శిక్షణలు ఇస్తున్నారు. రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో కీలకమైన డ్రైవింగ్ శిక్షణపై పర్యవేక్షణ పెంచాల్సిన అవసరం ఉందని నిపుణులు తెలుపుతున్నారు. డ్రైవింగ్ స్కూళ్లలో శిక్షణ, వినియోగిస్తున్న వాహనాల స్థితి, ఫీజుల తీరుపై రవాణా శాఖ అధికారులు తనిఖీలు చేపట్టాలి.డ్రైవింగ్ నేర్పిస్తున్న వాహనం ఎన్ని కిలోమీటర్లు తిరిగిందో పరిశీలించడం లేదు. రికార్డుల్లో పేర్కొన్న నంబరు కలిగిన వాహనం రోడ్లపై కనిపించదు. కొన్ని స్కూళ్లకు అనుమతి గడువు దాటినా శిక్షణలు ఇస్తున్నారు. ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో కీలకమైన డ్రైవింగ్ శిక్షణపై పర్యవేక్షణ పెంచాల్సిన అవసరముంది.

## రేవంత్ అంత డబ్బు ఎక్కడ?

-మొదటిపేజీ తరువాయి



చేసుకుందో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రెండు దశాబ్దాల కాలంలో ఒక్కరు కూడా కట్టేందుకు ముందు రాని ప్రాజెక్ట్ ను ఎందుకు నేడు తెలంగాణ ప్రభుత్వం చేపట్టవలసి వస్తోందని ప్రశ్నించారు. డీపీఆర్ లేకుండానే తెలంగాణ ప్రభుత్వం హిమాచల్ ప్రభుత్వం తో ఎంవోయు చేసుకొని అప్ ఫ్రంట్ ప్రీమియం కింద 26 కోట్ల రూపాయలు చెల్లించి మరో 26 కోట్ల రూపాయలు చెల్లించేందుకు సిద్ధపడడాన్ని బట్టి తెలంగాణ ప్రభుత్వం దివాలా తీసిందని సీఎం రేవంత్ రెడ్డి చెపుతున్న మాటలు ప్రజల చెవుల్లో పూలు పెట్టడానికేనని తేలిపోయాయన్నారు. 2009లోనే మోసర్ బేర్ కంపెనీ 64 కోట్ల అప్ ఫ్రంట్ ప్రీమియం చెల్లించి హిమాచల్ ప్రదేశ్ లోని ప్రతిపాదిత సేలి,మియార్ లో హైడ్రో పవర్ ప్రాజెక్టులు కట్టాలని భావించింది. కానీ సాంకేతికంగా, ఆర్థికంగా ఈ ప్రాజెక్టు నిర్మాణం సాధ్యం కాదని చేసుకున్న ఒప్పందాన్ని రద్దు చేసుకుంది. అనంతరం తాము చెల్లించిన 64 కోట్ల ప్రీమియంని హిమాచల్ ప్రభుత్వం తిరిగి ఇవ్వనందుకు గాను ఆ రాష్ట్ర హై కోర్టును ఆశ్రయించింది. హిమాచల్ హైకోర్టు మోసర్ బేర్ కంపెనీకి వడ్డీతో సహా తీసుకున్న డబ్బును 2023 జనవరిలోనే చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. గ్యారెంటీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయలేక చేతులెత్తేసిన కాంగ్రెస్ హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వాన్ని ఢిల్లీలోని హిమాచల్ భవన్ ను వేలం వేసి ఆ డబ్బుని కంపెనీకి చెల్లించాలని 2024 నవంబర్ లో హైకోర్టు ఆదేశాలు జారీచేసింది. 7 నెలలకు పైగా అత్యధికంగా మంచు కురిసే ప్రాంతంలో హైడ్రల్ పవర్ ప్రాజెక్ట్ సాధ్యం కాదని 2019లో ఒప్పందం చేసుకున్న కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఎన్టీపీసీ కూడా చేతులు ఎత్తేసి ఒప్పందాన్ని రద్దు చేసుకుంది. అలాంటి అనువు కాని ప్రాంతం లో 6,200 కోట్ల రూపాయల ప్రాథమిక అంచనాతో 510 మెగా వాట్ల హైడ్రల్ ప్రవర్ ప్రాజెక్టులకు ఎందుకు రేవంత్ రెడ్డి సర్కారు ఉబలాటపడుతుందో శ్వేతా పత్రం విడుదల చేయాలని భట్టి విక్రమార్క ను హరీష్ రావు డిమాండ్ చేశారు. ఫీజిబిలిటీ రిపోర్టు, డీపీఆర్ లు లేకున్నా, జెన్ కో బోర్డు ఆమోదం లేకున్నా కూడా ఎంవోయూ చేసుకొని 26 కోట్ల రూపాయలు ఎందుకు చెల్లించారో తెలంగాణ ప్రజలకు చెప్పాలని, అసెంబ్లీలో చర్చించాలని డిమాండ్ చేశారు. రెండు కాంగ్రెస్ ప్రభుత్వాల మధ్య జరుగుతున్న గూడు పుఠాణి ఏందో గల్లీ కాంగ్రెస్ చెప్తుందా? ఢిల్లీ కాంగ్రెస్ చెప్తుందా? హిమాచల్ ప్రదేశ్ కాంగ్రెస్ చెప్తుందా? అని ప్రశ్నించారు. ఈ వ్యవహారంలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని నిర్దిష్టమైన సమాచారం మా వద్ద ఉంది. త్వరలోనే కాంగ్రెస్ అవినీతి బండారాన్ని పూర్తి ఆధారాలతో బయటపెడతామని ప్రకటించారు.

## ఆ విషయం కవిత స్వయంగా చెప్పారు

-మొదటిపేజీ తరువాయి

అని శ్రీధర్‌బాబు ప్రశ్నించారు. అలాగే, కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంపై ఏర్పాటు చేసిన దర్యాప్తు కమిషన్ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు నోటీసులు జారీ చేసిందని తెలిపారు. ఇది ఒక స్వతంత్ర దర్యాప్తు కమిషన్ అని, అటువంటి కమిషన్‌ను రాజకీయ కోణంలో విమర్శించడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. కమిషన్ తన పని తాను చేసుకుపోతుందని, దానిపై అనవసర ఆరోపణలు చేయడం సరికాదని హితవు పలికారు. 'జై తెలంగాణ' నినాదం గురించి మాట్లాడుతూ, ఇది తెలంగాణ రాష్ట్ర ప్రజలందరి నినాదమని శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. ఈ నినాదంపై ఎవరూ పేటెంట్ హక్కులు తీసుకోలేదని, ఇది కేవలం ఒక పార్టీకి మాత్రమే పరిమితమైన నినాదం కాదని ఆయన తేల్చిచెప్పారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షల నుంచి పుట్టిన నినాదమని, దాన్ని సంకుచిత రాజకీయాలకు వాడుకోవద్దని సూచించారు.

## ద్రావిడ విశ్వవిద్యాలయం, 1ఎం1బి మధ్య విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి, ఉద్యోగావకాశాల విస్తరణ కోసం ఒప్పందం

**గుడిపల్లి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 02:**



కుప్పం నియోజకవర్గం గుడిపల్లి మండలంలోని ద్రావిడ విశ్వ విద్యాలయం1ఎం1బి (వన్ మిలియన్ ఫర్ వన్ బిలియన్) మధ్య విద్యార్థుల నైపుణ్యాలుపెంపొందిం చడానికి, ప్లేస్‌మెంట్ అవకాశాలు మెరుగు పరచడానికి ఒక సమయోచిత అవగాహ న ఒప్పందం (ఎం ఓ యు) కుదిరింది. ఈ ఒప్పందంతో ద్రావిడ విశ్వవిద్యాలయం, 1ఎం1బి యొక్క ఫ్యూచర్ కాలేజ్‌గా మారుతుంది. ఇది విద్యార్థులకు పరిశ్రమకు అనుగుణమైన శిక్షణ, అంతర్జాతీయ అవగాహన, ఉద్యోగ అవకాశాలలో మెరుగుదల వంటి ప్రయోజనాలను అందిస్తుంది. 2014లో స్థాపించబడిన 1ఎం1బి సంస్థకు ఐక్యరాజ్యసమితి ప్రత్యేక సలహాదారు హోదా ఉంది. ఐక్య రాజ్యసమితి స్థిరమైన అభివృద్ధిలక్ష్యాలు (ఎస్ డి జి ఎస్) కు అనుగుణంగా ప్రోగ్రామ్‌లు నిర్వహిస్తూ,ప్రతిసంవత్సరం యునై టెడ్ నేషన్స్ ప్రధానకార్యాలయం, న్యూ యార్క్లో జరిగే 1ఎం1బి ఆక్టి వేట్ ఇంపాక్ట్ సమ్మిట్ ద్వారా భారతదేశంతో పాటు ప్రపంచంలోని యువప్రతిభావంతులను ప్రదర్శిస్తుంది.ఈ ఒప్పం దంవలన ద్రావిడ విశ్వవిద్యాలయ విద్యార్థులకు అందు బాటులో ఉండే ముఖ్యమైన అవకాశాలు: ప్రస్తుత కాలానికి అనుగుణంగా ఉన్న టెక్నాలజీలు, గ్రీన్ స్కిల్స్ పై నైపుణ్య అభివృద్ధి శిక్షణ శిబిరాలు, లీడర్‌షిప్, ఆంత్రప్రెన్యూర్‌షిప్ అభివృద్ధి కార్యక్రమాలు, కెరియర్ గైడెన్స్, మెంటార్షిప్, జాతీయ మరియు అంతర్జాతీయస్థాయిలలో ప్రతి నిధిత్వం చేసే అవకాశాలు. విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎం.దొరస్వామి మాట్లాడు తూ ఈ భాగస్వామ్యాన్ని సమకాలీన అవసరాలకు అనుగుణంగా, విద్యార్థులను భవిష్య త్తుసవాళ్ళకు సిద్ధం చేసే చారిత్రక అడుగుగా ప్రశంసించారు. ఈ ఒప్పంద కార్యక్రమం లో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.కిరణ్ కుమార్, అకడెమిక్ వ్యవహారాల డీన్ ప్రొఫెసర్ కె.శ్యామల పాల్గొన్నారు. ఈ అవకాశాన్ని సాకారం చేయడంలో వారు కీలకపాత్ర వహిం చారు. విశ్వవిద్యాలయం యొక్క సమగ్ర, భవిష్యత్‌కు సిద్ధమైన విద్యాదిశలో ఇది పెద్ద అడుగు అని వారు తెలిపారు. 1ఎం 1బి సస్టైనబిలిటీ మరియు ప్రభుత్వ అను సంధాన శాఖ నేత మిస్ దీపికా వెంకటేష్, ఇతర 1ఎం1బి ప్రతినిధులు ఈ భాగస్వా మ్యంపై ఆనందం వ్యక్తం చేశారు. యువ ప్రతిభను ప్రోత్సహించడానికి,సాంకేతిక పరిజ్ఞానం, ఆవిష్కరణను పెంపొందించడానికి తమ సంకల్పాన్ని పునరుద్ఘాటించారు.

## మామిడి రైతులకు అండగా నిలవండి

**గిట్టుబాటు ధరను కల్పించండి..**
**తోతాపురిని పరిశ్రమలు కొనుగోలు చేసేవిధంగా చర్యలు చేపట్టండి**
**అధికారులకు సూచించిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు...**



**చిత్తూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్ 02:** మామిడి సీజన్ నేపథ్యంలో మామిడి రైతులకు అధికారులు అండగా నిలవాలని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గ మళ్ళ ప్రసాదరావు సోమవారం ఓ ప్రకటనలో సూచించారు. అదే సమయంలో తోతా పూరి మామిడిని పరిశ్రమలు కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని, అన్నదాతలకు గిట్టు బాటు ధరకల్పించి, ఆదుకోవాలని ఆదేశించారు. ధరల పతనంతో మామిడి రైతులు దిగాలు అనే వార్త కథనం పై ఆయన స్పందించారు. కూటమి ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన ప్పటి నుంచి మామిడి రైతుల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పనిచేస్తుందని చెప్పిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు.., చిత్తూరు పార్లమెంటులో మామిడి బోర్డ్ ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మామిడి రైతుల శ్రేయస్సుకోసం అహర్నిశలు శ్రమిస్తుండడం అభినందనీయమన్నారు. మామిడి సీజన్లో మామిడిరైతులకు గిట్టుబాటుధర కల్పించే అంశం పై ఇప్పటికే పలుమార్లు ప్రజాప్రతి నిధులు, జిల్లా అధికారులతో సమీక్ష సమావే శాలు నిర్వహించి, ఆ దిశగా..,దిశా నిర్దేశంకూడా చేసినట్లు ఆయన వివరించారు. అయితే సమీక్షా సమావేశాల సందర్భంగా తీసుకున్న నిర్ణయాలకు కట్టుబడి.., వాటిని తూచా తప్పకుండా అధికారులు అమలుపర చడం ద్వారా మామిడి రైతులకు మేలు చేసిన వారి మవుతామని అభిప్రాయపడ్డారు.అలా కాదని, అలసత్వం వహిస్తే సమస్య ఉత్పన్నమవు తుందనే విషయాన్ని జిల్లా యంత్రాంగం గ్రహించాలన్నారు. మామిడి రైతుల విషయంలో అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించి, వారికి న్యాయం చేయాలని తెలియజేశారు. అప్పుడే ప్రభుత్వఆశయం కూడా నెరవేరుతుందని, మామిడి రైతుల కష్టానికి ఫలితం దొరుకుతుం దన్నారు. చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు.

## గ్రంథాలయాల్లో విజ్ఞానంతోపాటు వినోదం

**గుడిపల్లి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్02:** కుప్పంనియోజకవర్గం గుడిపల్లి మండలం గ్రంథా లయాలు విజ్ఞానాన్ని అందించడంతో పాటు వినోదాన్ని పంచుతాయని గ్రంథాలయధికారి సుగుణమ్మ అన్నారు. గుడుపల్లి శాఖాగ్రం ధాలయంలోని సమ్మర్ క్యాంపులో భాగంగా సోమవారం విద్యార్థులకు విజన్-2047స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్రకు సంబంధించిన వ్యాస రచన పోటీలు నిర్వహించామన్నారు. విద్యార్థికి ఆసక్తి కలిగించే రీతిలో విజ్ఞానాన్ని అందించడమే లక్ష్యంగా వేసవి విజ్ఞాన శిబిరాలను ఏర్పాటు చేశామన్నారు. పుస్తక పఠనం వలన ఎంతో జ్ఞాన సంపద వస్తుందని, వివిధ పోటీలు నిర్వహించి విద్యార్థుల్లో ప్రావీణ్యం పెంచే దిశగా కార్యక్రమాలు చేపట్టామన్నారు.



# భారతదేశపు మొట్టమొదటి బుల్లెట్ రైలు ట్రయల్ రన్ ప్రారంభం



భారతదేశంలో మొట్టమొదటి బుల్లెట్ రైలు ప్రాజెక్టు 2016లో ప్రారంభమైంది. దీని కోసం ముంబై-అహ్మదాబాద్ మధ్య 508 కి.మీ. పొడవైన ట్రాక్ నిర్మిస్తున్నారు. ముంబై-అహ్మదాబాద్ మధ్య దూరాన్ని బుల్లెట్ రైలులో 2 గంటల 7 నిమిషాల్లో చేరుకోవచ్చు. ఈ మార్గంలో 352 కి.మీ గుజరాత్‌లోని తొమ్మిది జిల్లాల గుండా వెళుతుంది. మిగిలిన భాగం మహారాష్ట్రలోని మూడు జిల్లాల గుండా వెళుతుంది. భారతదేశంలో తొలిసారిగా హై-స్పీడ్ బుల్లెట్ రైలు సేవలను ప్రారంభించే దిశగా ఒక కీలక అడుగు పడింది. నేషనల్ హై స్పీడ్ రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ ముంబై %-% అహ్మదాబాద్ మధ్య 508 కి.మీ పొడవైన హై-స్పీడ్ రైలు మార్గాన్ని నిర్మిస్తోంది. ఈ మార్గంలో 352 కి.మీ గుజరాత్‌లోని తొమ్మిది జిల్లాల గుండా వెళుతుంది. మిగిలిన భాగం మహారాష్ట్రలోని మూడు జిల్లాల గుండా వెళుతుంది.

ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు కింద నడుస్తున్న బుల్లెట్ రైలు పరీక్ష జపాన్‌లో ప్రారంభమైంది. వ్యూహాత్మక భాగస్వామ్యం కింద జపాన్ భారతదేశానికి రెండు షింకన్‌సెన్ రైలు సెట్‌లు %జు5, జు%3 సిరీస్‌లను బహుమతిగా ఇవ్వనుంది. ఇవి 2026 ప్రారంభంలో డెలివరీ చేయనున్నట్లు సంస్థ తెలిపింది. ఈ రైళ్లు గంటకు 320 కిలోమీటర్ల వేగంతో పరిగెత్తనున్నాయి. భారతదేశానికి చేరుకున్న తర్వాత, ఈ రైళు దేశ భౌగోళిక, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పరీక్షలు చేయించుకోవలసి ఉంటుంది. ఈ రైళ్లలో అత్యాధునిక తనిఖీ వ్యవస్థలు అమర్చబడి ఉంటాయి. ఇవి ట్రాక్ స్థితి, ఉష్ణోగ్రత సహనం, దుమ్ము నిరోధకత వంటి సమాచారాన్ని నమోదు చేస్తాయి. ఈ డేటాను భవిష్యత్తులో మేక్ ఇన్ ఇండియా కింద తదుపరి తరం జు 10 సిరీస్ బుల్లెట్ రైళ్ల తయారీలో ఉపయోగిస్తారు. ముంబై-అహ్మదాబాద్ హై-స్పీడ్ రైలు కారిడార్‌లో థానే, విరార్, బోయిసర్, వాపి, సూరత్, వడోదరతో సహా మొత్తం 12 స్టేషన్లు ఉంటాయి. ఈ కారిడార్ ప్రయాణ సమయాన్ని కేవలం 2 గంటల 7 నిమిషాలకు తగ్గిస్తుంది. ఇది ప్రస్తుతం దాదాపు 7 గంటలు. ఈ ప్రాజెక్టులో జపాన్ రైలు భద్రత, విశ్వసనీయత ప్రమాణాలను అవలంబిస్తున్నారు. 2016లో భారతదేశం-జపాన్ మధ్య జరిగిన ఒప్పందం ప్రకారం, ఈ ప్రాజెక్టు ఖర్చులో దాదాపు 80% జపాన్ యెన్ రుణం ద్వారా అందిస్తోంది. ఈ ప్రాజెక్ట్ వేగవంతమైన ప్రయాణానికి మాత్రమే పరిమితం కాకుండా, దీని ద్వారా దేశంలో ఉపాధి అవకాశాలు, సాంకేతిక నైపుణ్యాలు, పర్యాటకం, వ్యాపారం కూడా ప్రోత్సహించడం జరుగుతుంది. ఈ ప్రాజెక్ట్ పూర్తయిన తర్వాత, భారతదేశంలో వేగవంతమైన, సురక్షితమైన, నమ్మదగిన ప్రజా రవాణా నూతన యుగం ప్రారంభమవుతుందని భావిస్తున్నారు.

# బంగారం ధర మళ్లీ తగ్గింది



దేశంలో ఈ రోజు 24 క్యారెట్ల బంగారం ధర ఒక గ్రాము రూ. 9,730లుగా ఉంది. అదే 22 క్యారెట్ల గోల్డ్ రేట్ గ్రాముకు రూ.8,919లు కాగా, 18 క్యారెట్ల బంగారం ధర ఒక గ్రాము రూ.7,298లు పలుకుతోంది. అయితే, మీరు బంగారం కొనాలని అనుకున్నట్లయితే ఈ రోజు ధరలు తెలుసుకోవడం అనేది అత్యవసరం. కనుక ఏయే నగరాలు, పట్టణాల్లో గోల్డ్ రేట్స్ ఎలా ఉన్నాయో తెలుసుకొని మీ షాపింగ్ ప్లాన్ చేసుకోవచ్చు. నేడు బంగారం, వెండి ధరలు స్వల్పంగా తగ్గాయి. ప్రస్తుతం తులం బంగారం ధర లక్షకి చేరువలో 97 వేలకి పైగా ట్రేడవుతుంది. గత వారంలో హెచ్చుతగ్గులు చూసిన బంగారం ధర నేటికీ ఎలాంటి మార్పు లేకుండా స్వల్ప తేడాతోనే కొనసాగుతూ వస్తోంది. జూన్ రెండో తేదీ సోమవారం బంగారం ధరలు ఇలా ఉన్నాయి. దేశంలో ఈ రోజు 24 క్యారెట్ల బంగారం ధర ఒక గ్రాము రూ. 9,730లుగా ఉంది. అదే 22 క్యారెట్ల గోల్డ్ రేట్ గ్రాముకు రూ.8,919లు కాగా, 18 క్యారెట్ల బంగారం ధర ఒక గ్రాము రూ.7,298లు పలుకుతోంది. అయితే, మీరు బంగారం కొనాలని అనుకున్నట్లయితే ఈ రోజు ధరలు తెలుసుకోవడం అనేది అత్యవసరం. కనుక ఏయే నగరాలు, పట్టణాల్లో గోల్డ్ రేట్స్ ఎలా ఉన్నాయో తెలుసుకొని మీ షాపింగ్ ప్లాన్ చేసుకోవచ్చు. ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.89,340, 24 క్యారెట్ల ధర రూ.97,450 గా ఉంది.ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.89,190, 24 క్యారెట్ల ధర రూ.97,300 గా ఉంది.చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.89,190, 24 క్యారెట్ల రేటు రూ.97,300 గా ఉంది.బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.89,190, 24 క్యారెట్ల ధర రూ.97,300 గా ఉంది.హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.89,190, 24 క్యారెట్ల ధర రూ.97,300 గా ఉంది. వరంగల్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.89,190, 24 క్యారెట్ల ధర రూ.97,300 గా ఉంది. ఖమ్మంలోనూ 22 క్యారెట్ల బంగారం ధర రూ.89,190, 24 క్యారెట్ల ధర రూ.97,300 గా ఉంది.నిజామాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.89,190, 24 క్యారెట్ల ధర రూ.97,300 గా ఉంది.విశాఖపట్నంలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.89,190, 24 క్యారెట్ల ధర రూ.97,300 గా ఉంది. విజయవాడలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.89,190, 24 క్యారెట్ల ధర రూ.97,300 గా ఉంది. భారతదేశం - నేటి వెండి ధర గ్రాము రూ.110.80లు కాగా, కిలో వెండి ధర రూ.1,10,800లుగా ఉంది.

# సెప్టెంబర్ 30 నుంచి మహిళల వరల్డ్ కప్




ఐపీఎల్ మజాను ఆస్వాదిస్తున్న అభిమానులకు మరో గుడ్‌న్యూస్. మహిళల వన్డే వరల్డ్ కప్ షెడ్యూల్ విడుదలైంది. భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న ఈ టోర్నీ సెప్టెంబర్ 30న మొదలు కానుంది. ఇరుదేశాల్లో మెగా టోర్నీ జరిపేందుకు ఐసీసీ సన్నాహకాలు చేపట్టిన ఐసీసీ సోమవారం షెడ్యూల్‌ను ప్రకటించింది. ఇరుదేశాల్లో ఐదు వేదికలపై 13వ ఎడిషన్ వరల్డ్ కప్ మ్యాచ్‌లు ఉంటాయని తెలిపింది.ఈసారి టైటిల్ కోసం ఎనిమిది జట్లు పోటీ పడుతున్నాయి. భారత్, శ్రీలంక, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్, బంగ్లాదేశ్, పాకిస్థాన్‌లు నువ్వానేనా అన్నట్టు తలపడనున్నాయి. సెప్టెంబర్ 30న జరుగబోయే ఆరంభ పోరులో బంగ్లాదేశ్‌తో భారత జట్టు తలపడనుంది. తొలి సెమీ ఫైనల్ అక్టోబర్ 29న గువాహటి లేదా కొలంబోలో, రెండో సెమీస్ అక్టోబర్ 30న బెంగళూరులో జరుగుతాయి. రెండు రోజుల విరామం అనంతరం నవంబర్ 2 న జరుగబోయే ఫైనల్‌తో విజేత ఎవరో తేలిపోనుందని ఐసీసీ చెప్పింది.

**భారత్‌కు నాలుగు.. లంకకు ఒకటి**

వరల్డ్ కప్ పోటీలకు భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమి స్తున్నాయి. అయితే.. సింహభాగం మ్యాచ్‌లు ఇండియాలోనే జరుగున్నాయి. దాదాపు 12 ఏళ్ల తర్వాత మహిళల వరల్డ్ కప్ టోర్నీకి భారత్ ఆతిథ్యం ఇస్తోంది. కాబట్టి ఐసీసీ.. ఇండియాలోని నాలుగు స్టేడియాల్లో.. లంకలోని ఒక స్టేడియంలో మ్యాచ్‌ల నిర్వహణకు ఆమోదం తెలిపింది. మన దేశంలోని చిన్నస్వామి స్టేడియం(బెంగళూరు), ఏసీఏ స్టేడియం(గువాహటి), హోల్కర్ మైదానం(ఇండోర్), ఏసీఏ-వీడీసీఏ స్టేడియం(విశాఖపట్టణం)లో వరల్డ్ కప్ మ్యాచ్‌లు నిర్వహించనున్నారు. శ్రీలంక విషయానికొస్తే.. కొలంబోలోని ఆర్.ప్రేమదాస స్టేడియం మెగా టోర్నీ మ్యాచ్‌లకు వేదిక కానుంది. 2022లో విజేతగా నిలిచిన ఆస్ట్రేలియా డిఫెండింగ్ ఛాంపియన్‌గా అడుగుపెట్టనుంది.

# చరిత్ర సృష్టించిన సూర్యకుమార్ యాదవ్



ఐపీఎల్ 2025లో ముంబై ఇండియన్స్ స్టార్ ఆటగాడు సూర్యకుమార్ యాదవ్ సరికొత్త చరిత్ర సృష్టించాడు. క్యాష్ రిచ్ లీగ్‌లో ఓ సింగిల్ సీజన్‌లో 700 అంతకంటే ఎక్కువ పరుగులు సాధించిన తొలి ముంబై ఇండియన్స్ బ్యాటర్‌గా, ఐపీఎల్‌లో ఈ ఘనత సాధించిన తొలి నాన్ ఓపెనర్‌గా రికార్డు నెలకొల్పాడు.

నిన్న (జూన్ 1) పంజాబ్ కింగ్స్‌తో జరిగిన క్వాలిఫయర్-2 మ్యాచ్‌తో కలుపుకొని స్కై ఈ సీజన్‌లో 16 మ్యాచ్‌లు ఆడాడు. ఇందులో 167.92 స్ట్రయిక్‌రేట్‌తో 65.18 సగటున, 5 హాఫ్ సెంచరీల సాయంతో 717 పరుగులు చేశాడు. స్కై ఈ సీజన్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో రెండో స్థానంలో ఉన్నాడు. సూర్యకుమార్ తర్వాత ఓ ఐపీఎల్ సీజన్‌లో అత్యధిక పరుగులు చేసిన ముంబై ఇండియన్స్ ఆటగాడిగా సచిన్ టెండూల్కర్ ఉన్నాడు. సచిన్ 2010 సీజన్‌లో 618 పరుగులు చేశాడు. ఈ సీజన్‌లో స్కై సచిన్ రికార్డును అధిగమించాడు.

ప్రస్తుత ఐపీఎల్ సీజన్‌లో అత్యధిక పరుగులు చేసిన టాప్-6 ఆటగాళ్లు..

సాయి సుదర్శన్-15 మ్యాచ్‌ల్లో 759 పరుగులు
సూర్యకుమార్ యాదవ్- 16 మ్యాచ్‌ల్లో 717 పరుగులు
శుభ్‌మన్ గిల్-15 మ్యాచ్‌ల్లో 650 పరుగులు
మిచెల్ మార్ష్- 13 మ్యాచ్‌ల్లో 627 పరుగులు
విరాట్ కోహ్లి-14 మ్యాచ్‌ల్లో 614 పరుగులు
శ్రేయస్ అయ్యర్-16 మ్యాచ్‌ల్లో 603 పరుగులు

ఈ సీజన్‌లో స్కై మరో ఘనత కూడా సొంతం చేసుకున్నాడు. వరుసగా 16 ఇన్నింగ్స్‌ల్లో 25 ప్లస్ స్కోర్లు చేశాడు. క్యాష్ రిచ్ లీగ్ చరిత్రలో ఎవరూ వరుసగా ఇన్ని ఇన్నింగ్స్‌ల్లో 25 ప్లస్ స్కోర్లు చేయలేదు. స్కై తర్వాత అత్యధికంగా రాబిన్ ఉతప్ప వరుసగా 10 ఇన్నింగ్స్‌ల్లో 25 ప్లస్ స్కోర్లు చేశాడు (2014లో కేకేఆర్ తరఫున). స్కై, ఉతప్ప తర్వాత సాయి సుదర్శన్ (9, 2023-24, గుజరాత్), విరాట్ కోహ్లి (9, 2024-25, ఆర్సీబీ) అత్యధిక ఇన్నింగ్స్‌ల్లో (వరుసగా) ఈ ఘనత సాధించారు.

## స్పోర్ట్స్

## చరిత్ర సృష్టించిన ఆదిల్ రషీద్



ఇంగ్లండ్ స్పిన్ బౌలర్ ఆదిల్ రషీద్ చరిత్ర సృష్టించాడు. అంతర్జాతీయ క్రికెట్‌లోని మూడు ఫార్మాట్లలో అత్యధిక వికెట్లు తీసిన ఇంగ్లండ్ స్పిన్నర్‌గా అవతరించాడు. వెస్టిండీస్‌తో నిన్న (జూన్ 1) జరిగిన రెండో వన్డేలో ఈ ఘనత సాధించాడు. ఈ మ్యాచ్‌లో 4 వికెట్లు తీసిన రషీద్ తన వన్డే వికెట్ల సంఖ్యను 221కి పెంచుకున్నాడు. రషీద్ టీ20ల్లో 131, టెస్ట్‌ల్లో 60 వికెట్లు తీశాడు. మొత్తం కలిపి రషీద్ తన అంతర్జాతీయ కెరీర్‌లో 298 ఇన్నింగ్స్‌ల్లో 412 వికెట్లు తీశాడు. ఇంగ్లండ్ క్రికెట్ చరిత్రలో మరే స్పిన్నర్ ఇన్ని వికెట్లు తీయలేదు. నిన్నటి మ్యాచ్‌లో రషీద్ గ్రేమ్ స్వాన్‌ను (223 ఇన్నింగ్స్‌ల్లో 410 వికెట్లు) అధిగమించి అత్యధిక వికెట్లు తీసిన ఇంగ్లీష్ స్పిన్నర్‌గా అవతరించాడు.

అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక వికెట్లు తీసిన టాప్-5 ఇంగ్లండ్ స్పిన్నర్లు..

ఆదిల్ రషీద్-412 (298 ఇన్నింగ్స్‌లు)
గ్రేమ్ స్వాన్-410 (223)
మొయిన్ అలీ-366 (318)
అండర్‌వుడ్-329 (175)
జాన్ ఎంబురే-223 (164)

ఓవరాల్‌గా ఇంగ్లండ్ తరఫున అత్యధిక వికెట్లు తీసిన రికార్డు దిగ్గజ పేసర్ జేమ్స్ ఆండర్సన్ పేరిట ఉంది. ఆండర్సన్ ఇంగ్లండ్ తరఫున 560 ఇన్నింగ్స్‌ల్లో 991 వికెట్లు తీశాడు (మూడు ఫార్మాట్లు కలిపి). ఆండర్సన్ తర్వాత స్టువర్ట్ బ్రాడ్ (485 ఇన్నింగ్స్‌ల్లో 847 వికెట్లు), ఇయాన్ బోథమ్ (283 ఇన్నింగ్స్‌ల్లో 528 వికెట్లు), డారెన్ గాఫ్ (252 ఇన్నింగ్స్‌ల్లో 466 వికెట్లు) ఇంగ్లండ్ తరఫున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్లుగా ఉన్నారు. ఈ జాబితాలో ఆదిల్ రషీద్ ఐదో స్థానంలో ఉన్నాడు. ఇంగ్లండ్ తరఫున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో మొదటి నలుగురు పేసర్లే కావడం విశేషం.

ఇదిలా ఉంటే, నిన్న వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్‌లో ఇంగ్లండ్ 3 వికెట్ల తేడాతో విజయం సాధించింది. తద్వారా మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలుండగానే 2-0 తేడాతో కైవసం చేసుకుంది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ కీసీ కార్టీ సెంచరీతో (103) చెలరేగడంతో 47.4 ఓవర్లలో 308 పరుగులు చేసింది. అనంతరం జో రూట్ భారీ సెంచరీతో (166 నాటౌట్) చెలరేగడంతో ఇంగ్లండ్ 48.5 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ఆదిల్ రషీద్ 4 వికెట్లు తీసి వెస్టిండీస్‌ను ఆలౌట్ చేయడంలో కీలకపాత్ర పోషించాడు. ఈ సిరీస్‌లో నామమాత్రపు మూడో వన్డే లండన్‌లోని కెన్నింగ్‌స్టన్ ఓవల్‌లో జూన్ 3న జరుగనుంది.

Edited Printed Published & Owned by Dama VijayAKumar. And Printed at Vijay Publishers and Printers, #1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh.
Published at Vijay Publications, 1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. EDITOR DAMA VIJAYAKUMAR, RNI. NO. APTEL/2023/86143